శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

మహిళా శిశు సంక్షేమ వయో వృద్ధుల కమిటీ సభ్యురాలిగా ఎమ్మెల్యే

కోవూరు జూలై27 ప్రభాతవార్త : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి అసెంబ్లీ కమిటీలో సముచిత స్థానం దక్కింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్న పాత్రుడు, శాసనమండలి చైర్మన్ కె. మోషే రాజులు ఉభయసభల సంయుక్త కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రధానంగా మహిళా శిశు సంక్షేమం, వికలాంగ వయో వృద్ధుల కమిటీ సభ్యులుగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని నియమించారు. ఈ కమిటీ మహిళా శిశు సంక్షేమం, వయో వృద్ధులకు సంబంధించిన వివిధ అంశాలను పర్యవేక్షించడం , ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవడం వంటివి చేస్తుంది, ఈ కమిటీలో కోవూరు ఎమ్మెల్యే ఎంపిక కావడం పట్ల కోవూరు నియోజకవర్గంలోని ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

తూర్పు కంభంపాడులో నేడు మంత్రి ఆనం పర్యటన

చేజర్ల జులై 27 ప్రభాతవార్త కూటమి ప్రభుత్వ విజయాలను ప్రతి గడపకు తెలియజేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేజర్ల మండలం తూర్పు కంభంపాడులో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు కోటి తీర్థం గ్రామంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటేశ్వరస్వామి శివాలయం సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం తూర్పు కంభంపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారు.

❖ కాగా ఒక కోటి 95 లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవం, 50 లక్షల నిధులతో నీలకంఠేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధి పనులకు 25 లక్షల జలజీవ మిషన్ నిధులతో ప్రతి ఇంటికి మంచి నీరు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో శంకుస్థాపన చేస్తారు. 22.50 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీ భవనం, 7 లక్షలతో నిర్మించిన పార్కు పనులను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు, మాజీ సర్పంచ్ కొమ్మి లక్ష్మయ్యనాయుడు మాట్లాడుతు మండలంలోని అన్ని గ్రామాల నుండి టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, బిజెపి, జనసేన నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి ఆనం

చేజర్ల జులై 27 ప్రభాతవార్త ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా రాష్ట్రా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం ప్రజల నుండి వినతులను స్వీకరించిన. ఆత్మకూరు నియెజకర్గ పరిధిలోని పెరమళ్ళపాడు వ్యవసాయ క్షేత్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజలు అందజేసిన వినతులను తీసుకొని పరిశీలించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.

మరో ఇంటర్నేషనల్ పాఠశాలగా మూలాపేట

బాలికల ఉన్నత పాఠశాల : కమిషనర్ వై.ఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్, జులై 27 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పి 4 కార్యక్రమంలో భాగంగా పట్టణ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ ఆలోచనలతో నెల్లూరు నగరంలో అద్భుతమైన ఇంటర్నేషనల్ స్టాండర్డ్ కలిగిన ప్రభుత్వ పాఠశాలలకు నెల్లూరు నగరం ఆద్యమించిందని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ప్రకటించారు. స్థానిక మూలాపేటలోని డి.ఎస్.ఆర్.ఎమ్ మున్సిపల్ పాఠశాలలో (దేవి రెడ్డి శారద ట్రస్ట్)ఆధ్వర్యంలో అధునాతన నిర్మాణాలు, సౌకర్యాలు కల్పించే దిశగా చేపట్టిన భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలలో కమిషనర్ ఆదివారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వి.ఆర్. స్కూల్ ను కొత్తగా ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలగా రూపురేఖలు మార్చిన మంత్రి నారాయణ ఆలోచనలతో నెల్లూరు నగరంలోని మూలాపేట డి.ఎస్.ఆర్.యం.ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన ఉండేలా ఉన్నతమైన ఆలోచనలతో మంత్రి నారాయణ చర్యలు చేపట్టి నెల్లూరు నగరంలో వి.ఆర్. స్కూల్ ను ఆధునీకరించి నిరుపేదలకు విద్యా వసతులను కల్పిస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఇతర ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణలో భాగంగా డి.ఎస్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూలాపేట గర్ల్స్ హై స్కూల్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దాతృత్వంలో స్టోన్ హౌస్ పేట ఆర్.ఎస్.ఆర్. పాఠశాలల్లో ఉన్నత స్థాయి సౌకర్యాలను కల్పించి, సరికొత్తగా తీర్చిదిద్దబోతున్నామని తెలిపారు. పి 4 కార్యక్రమంలో భాగంగా దాతల ఆధ్వర్యంలో పాఠశాలల్లో జరుగుతున్న ఈ ఆధునీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అతి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని కమిషనర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వారి సోదరులు, ట్రస్ట్ సీఈవో సాయి పాల్గొన్నారు.

జులై 31న వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన

కాకాని పరామర్శ, ప్రసన్న ఇంటిపై దాడిని ఖండించేందుకు ప్రత్యేకంగా రానున్న జగన్

నెల్లూరు రూరల్, జూలై 27, ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 31వ తేదీన నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జూలై 31 ఉదయం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా చెముదుగుంటలోని నెల్లూరు సెంట్రల్ జైలు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడుకు చేరుకుంటారు. అక్కడి నుంచి జైలులో రిమాండ్‌లో ఉన్న వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ని పరామర్శించేందుకు బయలుదేరుతారు, అని తెలిపారు. ఇటీవలి కాలంలో నెల్లూరు జిల్లాలో రాజకీయ ఉద్భుతి పెరిగిన నేపథ్యంలో కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్టును వైఎస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తోంది. కాకాని పై అక్రమ కేసులు నమోదు చేసి, రాజకీయంగా అణచివేయాలని చూస్తున్నారు. ఇది పూర్తిగా కుట్రాత్మక చర్య" అని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో జగన్ స్వయంగా జైలు వెళ్లి ములాఖత్ ద్వారా పరామర్శిస్తాను అన్నారు. తరువాత ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడి దారుణం - జగన్ పరామర్శకు రానున్నారు ఇటీవల మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని ఖండిస్తూ, జగన్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించనున్నారని ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌కి తెలిపారు.

అనంతరం తాడేపల్లికి తిరుగు ప్రయాణం రెండు పరామర్శలు ముగిసిన అనంతరం జగన్ మళ్లీ చెముదుగుంట హెలిప్యాడ్‌కు చేరుకొని, తాడేపల్లికి హెలికాప్టర్‌లో తిరుగు ప్రయాణం చేస్తారు అని తెలిపారు.

సోమశిల నీటిమట్టం



అనంతసాగరం, జులై 27, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 12,113క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసా మర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 29.712టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350ఎన్ఎఫ్‌సికి 320, పెన్నా డెల్టాకు1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 91.519మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

ప్రతి ఇంటి కష్టాలను పరిష్కారమే నా ధ్యేయం

ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు రూరల్, జూలై 27, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తాజాగా అపార్ట్‌మెంట్ వాసులతో ప్రత్యేకంగా ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల్లో ఉండడం నాకు అలవాటు మాత్రమే కాదు. అభిమానం కూడా మీరు ఎదుర్కొంటున్న సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే నా ప్రధాన కర్తవ్యం అని అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే పలువురు అపార్ట్‌మెంట్ వాసులతో కలిసి మమేకమయ్యారు. ఆధునిక జీవన శైలిలో నివసించే అపార్ట్‌మెంట్ ప్రజల ప్రత్యేక అవసరాలను గుర్తు చేస్తూ, మీరు ఎదుర్కొంటున్న ప్రతి చిన్న సమస్యనైనా నేను స్వయంగా పరిశీలిస్తా మీ సూచనలు, సలహాలు ఎప్పుడూ నా కోసం అవసరం. ప్రజల అభిప్రాయంతోనే పాలన సాగాలి అని స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సుమారు 7,000 కుటుంబాలు అపార్ట్‌మెంట్‌లలో నివసిస్తున్నాయని గుర్తు చేస్తూ, ఇలాంటి పెద్ద సంఖ్యలో నివసిస్తున్న ప్రజలకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు అవసరం. వాటి రూపకల్పనకు ఇదే కార్యక్రమం ఓ మొదటి అడుగు అని తెలిపారు. అలాగే 19వ డివిజన్‌లో ఈ ఏడాది తన నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను వెల్లడిస్తూ, రోడ్లు, డ్రైనేజ్, లైటింగ్, పార్కులు, వాటర్ సప్లై వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేసినట్టు తెలిపారు. ఇంకా చాలా చేయాలి. మీతో కలసి ముందుకెళ్లాలి. మీరు చెప్పే ప్రతి అవసరాన్ని గమనించి, వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉన్నా అని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, స్థానిక డివిజన్ కార్పొరేటర్ మారంరెడ్డి జ్యోతి ప్రి య, డివిజన్ అధ్యక్షులు బొప్పూరు ప్రసాద్, అపార్ట్‌మెంట్ వాసులు, యువత, మహిళలు, పెద్దలు పాల్గొని తమ సమస్యలు వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి ఒక్కరితో స్వయంగా ముచ్చటిస్తూ, కొన్ని సమస్యలపై తక్షణమే పరిష్కరించారు.

విజన్ ఉన్న నాయకుడు మంత్రి నారాయణ

- మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ
- పుట్టిన గడ్డకు న్యాయం చయగలిగిన వ్యక్తి నారాయణ అంటూ వెల్లడి
- ఐదో డివిజన్‌ని ఆరవపాలెం బోడిగాడి తోట వద్ద పార్కు ప్రహరీ గోడ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు
- సీఎస్ఆర్ ఫండ్ ద్వారా నాలుగు కోట్ల రూపాయలతో పార్క్ అభివృద్ధి
- ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడే వ్యక్తి నారాయణ
- వచ్చే ఎన్నికల్లో లక్ష మెజార్టీతో నారాయణ గెలవడం ఖాయం
- నగర అధ్యక్షుడు మామిడాల మధు వెల్లడి

నెల్లూరు, జులై 27, ప్రభాతవార్త-వైద్యం పుట్టిన నేల రుణం తీర్చుకోవాలని నిరంతరం తాపత్రయపడే వ్యక్తి మంత్రి పొంగూరు నారాయణ అని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ అన్నారు. ఆయన్ని గెలిపించుకోవడం నెల్లూరు ప్రజల అదృష్టం అన్నారు. జిల్లా ప్రజలు, సీఎం చంద్రబాబునాయుడు పెట్టుకున్న నమ్మకానికి తగ్గట్టుగా మంత్రి నారాయణ జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఆయన నాయకత్వంలో పని చేస్తూ ఉండడం గర్వంగా ఉందని అనురాధ అన్నారు. ప్రజల బాగోగులతో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం శ్రమిస్తున్న గొప్ప వ్యక్తి మంత్రి నారాయణ అని కొనియాడారు. నెల్లూరు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు పార్కులు అందుబాటులో తెచ్చిన ఘనత నారాయణకే చెందుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పార్కులకు ఆధునీకరణ పనులు చేస్తూ శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఐదవ డివిజన్లోని బోడిగాడి తోట వద్ద పార్కును సీఎస్ఆర్ ఫండ్ సుమారు 4 కోట్ల రూపాయలతో ప్రారంభిస్తున్నట్లు అనురాధ తెలిపారు. ఈ క్రమంలో ఇవాళ 91 లక్షల రూపాయలతో ప్రహరీ గోడకు భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మీడియాతో ఎంటు టు ఎండ్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టి పూర్తి చేసిన ఘనత మంత్రి నారాయణకే దక్కుతుందన్నారు. పార్కులో భద్రత ఉండాలని సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారన్నారు. మంచి మనసున్న వ్యక్తి నారాయణ సార్ అని తెలిపారు. ఇదే డివిజన్లలో స్మార్ట్ షాపులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అనంతరం నగర అధ్యక్షుడు మామిడాల మధు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో లక్ష మెజార్టీతో మంత్రి నారాయణ గెలుస్తారని, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి మంత్రి నారాయణ అని కొనియాడారు. ప్రజల క్షేమమే తన క్షేమం అంటూ అభివృద్ధిలో ఎక్కడా రాజీలేని విధంగా నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీ మారుస్తున్న వ్యక్తి మంత్రి నారాయణ అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కార్యకర్తల కోసం సహాయనిధి ఏర్పాటు చేయడం, ప్రజల కోసం ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు పార్కులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రెండు రూపాయలకే మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం.. ఇలా అనేక కార్యక్రమాలు చేసి చెప్పిన విధంగా మాటకి కట్టుబడిన వ్యక్తి నారాయణ సార్ అని తెలిపారు. విజన్ ఉన్న నారాయణ సార్ లాంటి వ్యక్తిని ప్రజలు ఎన్నుకోవడం ఇటు ఎమ్మెల్యేగా అటు మంత్రిగా ప్రజలు చేసుకున్న అదృష్టం అని తెలిపారు. ఈ సారి వచ్చే ఎన్నికల్లో లక్ష మెజార్టీతో గెలవడం ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్కల వెంకరెడ్డి, గంగాధర్, విజయమ్మ, శైలజ, శోభన, సుమన్, మణి, హాబీట్, ప్రసాద్, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాధనకు శీర్షికగా నిలిచిన కృష్ణ చైతన్య విద్యాసంస్థలు

- కృష్ణ చైతన్య విద్యాసంస్థల ఘనతకు సాక్షిగా సక్సెస్ మీట్
- నాక్ అక్రిడేషన్, యుజిసి అటానమస్ గుర్తింపు సాధించిన సందర్భంగా ఆహ్లాదభరిత వేడుక

నెల్లూరు, జులై 27 ప్రభాతవార్త-విద్య : నెల్లూరు అనిత హాల్ ఆడిటోరియంలో కృష్ణ చైతన్య విద్యాసంస్థలు నిర్వహించిన సక్సెస్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విద్యాసంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్‌వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత 27 ఏళ్లుగా కృష్ణ చైతన్య విద్యాసంస్థలు పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం, ప్రతీ సబ్జెక్టులో నిపుణులైన అధ్యాపక బృందం తమ ప్రత్యేకతగా చెప్పారు. నాక్ అక్రిడేషన్, యుజిసి అటానమస్ గుర్తింపు రావడం ఎంతో గర్వకారణమని, ఈ ఘనతకు ఆధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. అనంతరం విద్యాసంస్థల అభివృద్ధికి తమవంతు సహకారం అందించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని డాక్టర్ ఆర్‌వి కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డీన్ రామాంజనేయులు రెడ్డి, డిగ్రీ డీన్ సుధారాణి, పీజీ డీన్ జ్యోతి, ప్రిన్సిపల్ నాగయ్య, వివిధ విభాగాల హెడ్ లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత చాముండేశ్వరి సీఫుడ్స్

కోవూరు జూలై 27 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్ల పోటీల్లో నెల్లూరు జిల్లా గంగపట్నం గ్రామానికి చెందిన శ్రీ చాముండేశ్వరి సీ ఫుడ్స్ జట్టు ప్రథమ స్థానం, బాపట్ల జిల్లాకు చెందిన నలమోతు గోపీకృష్ణ జట్టు ద్వితీయ స్థానం, మినగల్లు గ్రామానికి చెందిన మోచర్ల పార్థు ఎడ్ల జట్టు తృతీయ స్థానం, సౌత్ మోపూరు, మోపూరమ్మ తల్లి ఎడ్ల జట్టు నాల్గవ స్థానం, అల్లూరుకు చెందిన జరుగుమల్లి మోహన్‌కు చెందిన ఎడ్ల జట్టు ఐదవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. నిర్వాహ క కమిటీ సభ్యులు ఎం. ప్రేమ్‌కుమార్, బాబు, టి. శ్రీనివాసులు సురేష్, కె.అన్వేష్, ఏ.ప్రేమ్, ఎన్.నిరంజన్, కె. అభిషేక్, మాధవ్, వంశీ, వెంకటరమణయ్య, కిషోర్, ప్రవీణ్, సాయి, బన్నీ, తదితరులు ఉన్నారు.

విజేతలు వీరే నెల్లూరు జిల్లా గంగపట్నం గ్రామానికి చెందిన శ్రీ చాముండేశ్వరి సీ ఫుడ్స్ జట్టు ప్రథమ స్థానం ఈ బహుమతిని గూటూరు మాధవరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు టీడీపీ సీనియర్ నాయకుడు గూటూరు శ్రీధర్ నాయుడుచే రూ20,116, వెండి కప్పును అందచేశారు. అదే విధంగా రెండో బహుమతి సాధించిన బాపట్ల జిల్లాకు చెందిన నలమోతు గోపీకృష్ణ జట్టుకు పానేటి సుబ్బమ్మ కుటుంబ సభ్యులు రూ.15,116లు అందచేశారు. వెండి కప్పును అందజేశారు. తృతీయ బహుమతి మినగల్లు గ్రామానికి చెందిన మోచర్ల పార్థు ఎడ్ల జట్టు సాధించారు. ఈ జట్టుకు రూ.10,116లను, వెండి కప్పును జై భీమ్ యూత్ అందచేశారు. నాల్గవ బహుమతి సౌత్ మోపూరు, మోపూరమ్మ తల్లి ఎడ్ల జట్టు అంబేద్కర్ యూత్ రూ.7,116లను వెండి కప్పును అందజేశారు. ఐదవ బహుమతిని అల్లూరుకు చెందిన జరుగుమల్లి మోహన్‌కు చెందిన ఎడ్ల జట్టు కైవసం చేసుకుంది. రూ5,116లను వెండి కప్పును అంబేద్కర్ యూత్ అందజేశారు.

బిజెపిలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి

మనుబోలు జులై 27 ప్రభాతవార్త మనుబోలు బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా ఎంపికైన వాసిరెడ్డి రామిరెడ్డి కార్యకర్త స్థాయి నుండి పార్టీలో ఎనలేని సేవలు చేసి మండల పార్టీ అధ్యక్షులుగా ఎదిగారని బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి ప్రశంసించారు. బద్దివోలలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి అధ్యక్షతన వాసిరెడ్డి రామిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్నాటి ఆందజనేయరెడ్డి మాట్లాడుతు పార్టీకి పన్నె తెచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రస్తుతం అనుకూల పరిస్థితులు మండలంలో ఉన్నందున ప్రతి సమస్యకు పరిష్కారం చేసుకునే అవకాశం ఉందని అన్నారు. నేడు దేశ ప్రజలందరు భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. బిజెపిని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు అందర్ని కలుపుకొని వెళ్ళాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన వాసిరెడ్డి రామిరెడ్డికి పెద్దఎత్తున శాలువాలు పూలమాలలతో సత్కరించారు. సర్వేపల్లి ఇంచార్జి రవీంద్రరెడ్డి, మురళీమోహన్‌బాబు, కూటమి నాయకులు అడపాల శివకుమార్‌రెడ్డి, శానంపూడి సురేంద్రరెడ్డి, బిసినేత వెంకయ్య, బోలా శ్రీను, అల్లాబాషా, అంకయ్య, పెద్దఎత్తున బిజెపి నాయకులు పాల్గొన్నారు.

రాపూరులో జోరుగా సుపరిపాలనలో తోలి అడుగు

రాపూరు,జూలై27ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులో సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమం అదివారం జోరుగా సాగింది. వెంకటగిరి ఎమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాలతో, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ యువనాయకుడు చెన్ను అశోక్ రెడ్డిల సూచనలతో మండల కేంద్రమైన రాపూరు అరుంధతీయ వాడలో నాయకులు కూనిపోగు కన్నయ్య, ఇతర నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, భవిష్యత్తులో అందించబోయే కార్యక్రమాలను వివరించారు. అలాగే మండలంలోని పంగిలి, తూమాయి, తెగచర్ల, బోజ్జనపల్లి, రావిగుంటపల్లి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి గ్రామ నాయకులు మాట్లాడుతూ వెంకటగిరి ఎమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాలతో తమ నాయకులు పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, యువ నాయకుడు చెన్ను అశోక్ రెడ్డి సూచనలతో సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

కావలి పాతవూరు బెంచ్‌కోర్టును ఆధునీకరించాలి

కావలి,రూరల్,జులై27,ప్రభాతవార్తః కావలి పట్టణంలోని పాతవూరులోవున్న బెంచ్‌కోర్టు అన్యాక్రాంతా నికిగూరై నిరుపయోగంగ వుంది. దీనిని ఆధునీకరించాలని లోక్‌సత్తా ఉద్యమసంస్థ రాష్ట్ర సమన్వయకమిటి సభ్యుడు ఎం మాలకొండారెడ్డి ఆదివారం తెలిపాడు. ఈసందర్భంగ ఆయన మాట్లాడాడు. ఈబెంచ్‌కోర్టును పాతర్నోజులలో గ్రామ చవడిగాను రచ్చబండగాను జన్మభూమివంటి సమావేశాలకు దీనిని ఉపయో గించుకునేవారని అన్నారు. కావలిలో వున్న గ్రందాలయానికి స్వంత భవనంలేక అద్దెభవనంలో దాదాపు ఐదు దశాబ్దాలుగ కొనసాగిస్తున్నారని తెలి పాడు. అందువల్ల ఈస్థలంలో గ్రందాలయాన్ని నిర్మించి విద్యార్దులకు పాఠకులకు పోటీ పరీక్షలకు పాల్గొనే యువతకు ఇది ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్‌కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్‌లు ఈస్థలాన్ని సందర్శించి ఈవిలువైన స్థలాన్ని ప్రజల అవసరాలకొరకు వినియో గించాలని కోరారు.

న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయండి

కావలిరూరల్,జూలై27ప్రభాతవార్త : ప్రజాస్వామ్య దేశంలో న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలని సామాజిక కార్యకర్త, న్యాయవాధి సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజాస్వామ్య దేశంలో న్యాయవాదుల పాత్ర కీలకమైనదని, క్లయింట్ తరపున వాదనలు వినిపించి, అన్యాయాన్ని ఎదుర్కోని న్యాయం కోసం అహర్నిసలా న్యాయవాది పనిచేస్తాడన్నారు. అటువంటి సమయంలో ఒక్కోసారి న్యాయవాదులపై దాడులు హీన చర్యలు జరుగుతుంటయని, ఇటువంటి సమయాల్లో న్యాయవాదులు ఆందోళన చెందుతుంటారని వారికి రక్షణ కల్పించాలని ఆయన కోరారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఈ పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశ పెట్టి కేంద్ర రాష్ట్ర స్థాయిలో ప్రాక్టీసు చేస్తున్న న్యాయవాదులకు రక్షణ చట్టం లేనే కవచం అందజేసి న్యాయవాదులను రక్షించాలని ఆయన కోరారు.

అభ్యుదయ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కలాం వర్ధంతి వేడుకలు

కావలిరూరల్,జూలై27ప్రభాతవార్త : అభ్యుదయ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత మాజీ రాష్ట్రపతి,అణు శాస్త్రవేత్త ఏపిజె అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రెడ్ క్రాస్ భవనంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు పఠాన్ ఖాదర్ భాషాలు అబ్ధుల్ కలాం చిత్రపఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం రాష్టపతి ఐనా నిరాడంబరంగా జీవించారని, పదవి విరమణ తరువాత విద్యార్థులలో వ్యక్తిత్య వికాసం కోసం పలు విద్యాసంస్థలలో ప్రసంగించి విద్యార్థులను చైతన్యపరిచేవారన్నారు. భారతదేశాన్ని అణుశక్తితో రక్షణపరంగా తిరుగులేని శక్తిగా మలిచారని వివరించారు. అనంతరం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ ఛైర్మన్ డి. రవిప్రకాష్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వినర్ గాదిరెడ్డి హరనాధ్, ముఖ్య అతిది ప్రసన్న, అభ్యుదయ ఛారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు పి. శ్రీకాంత్, బి. శ్రీను, కిరణ్, అశోక్, సుభాని, రాజు, వెంకటేశ్వర్లు, వసంత్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంయుక్తా సేవా సంస్థచే క్యాన్సర్ భాదితురాలికి నగదు,నిత్యవసర వస్తువులు

కావలిరూరల్,జూలై27ప్రభాతవార్త : కావలి రూరల్ చెన్నాయిపాళెంలో గత మూడు సంవత్సరాలుగా గర్భసంచి క్యాన్సర్‌తో మంచానికే పరిమితమైన శ్రీవాణికి సంయుక్తా సేవా సంస్థచే నగదు, నిత్యవసర సరుకులు ఆదివారం ఆందజేశారు. సంయుక్తా సేవా సంస్థ సభ్యులు నేలపాటి వెంకట రమేష్, ఎంవిఎస్ ప్రసాద్ రావు, లంకపల్లి శ్రీనివాస రావు, రామమూర్తి, మహేశ్వరీ,వాకాటి మహేంద్ర, శ్రీధేవి, వేమూరు సురేష్ బాబు మరియు సంయుక్త నృత్య కళా నిలయం గురువు గంగపట్నం లిఖిత ఆమె శిష్యబృంధం సహకారంతో రూ. 13 వేల నగదు, అళహరి రామకృష్ణ సహకారంతో మలం నిల్వ బ్యాగులు, బ్యాండెజ్‌లు, సంయుక్త సేవా సంస్థ నెలవారి చందా దారుల సహకారంతో రూ.5 వేల విలువ చేసే నిత్యవసర వస్తువులు, బియ్యం, అందజేసి చేయుతనిచ్చి ఆదుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ శ్రీవాణి గత మూడు సంవత్సరాలుగా గర్భ సంచి క్యాన్సర్‌తో భాదపడుతున్నారని ఇప్పటి వరకుకోన్ని ఆపరేషన్లు జరిగినా వ్యాధినయం కాకపోవడం చాలా భాదాకరమన్నారు. నేడు తమ యొక్క సంస్థ సభ్యులంతా కలసి ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరమార్శించడం జరిగిందన్నారు. ప్రస్తుతం శ్రీవాణి ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించడంతో మంచానికే పరిమితం కావడం జరిగిందని తెలిపారు. శ్రీవాణి గురించి తెలుసుకోని సభ్యులు మరియు సంయుక్త నృత్య నిలయం వారి సహకారంతో ఆమెకు నగదు, నిత్యవసర సరుకులు, మందులు ఇవ్వడం జరిగిందని చెప్పారు. శ్రీవాణి గూర్చి తెలిపిన వెంటనే స్పందించిన సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని తెలిపారు. నిజమైన అర్హురాలిని ఎంపిక చేసిన సంస్థ వ్యవస్థాపక ఆద్యక్షుడు సురేంద్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సినియర్ సభ్యులు ఎంవియన్ ప్రసాద రావు, షేక్ ఖాధర్ భాషా, పిఐ జాఫర్ ఖాన్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తదితరులున్నారు.

కండలేరులో 27.200 టీయంసీల నీటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు),జూలై27ప్రభాతవార్త : మండలంలోని కండలేరు జళాశయంలో ఆదివారం ఉదయం నాటికి జళాశయంలో 27.200 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2210 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 100 క్యూసెక్కులు,చోప్పున మొత్తం 2310 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

లారీ ప్రమాదంలో వ్యక్తి మృతి

నెల్లూరు క్రైం, జూలై 27, ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు జరిగిన లారీ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక లక్ష్మీపురంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు సురేష్ (46), శారద దంపతులు పరమేశ్వరి నగర్‌లో నివాసముంటారు. సురేష్ రైస్ మిల్లులలో వడ్ల దళారీగా వ్యవహరిస్తుంటారు. ఆదివారం ఉదయం ధాన్యం లోడుతో వచ్చిన లారీని లక్ష్మిపురంలోని ఓ రైస్ మిల్లులో అన్లోడ్ చేయించేందుకు వెళ్ళాడు. లారీ మిల్లులోకి ప్రవేశించే సమయంలో డ్రైవర్ దురుసుగా నడపడంతో లారీకి, మిల్లు గోడకు మధ్య చిక్కుకున్న సురేష్ తీవ్రగాయలపాలయ్యాడు. వెంటనే అక్కడున్న వారు అతన్ని నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాయంత్రం మరణించాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నార్త్ ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

నేడు జరిగే గ్రీవెన్స్ డేకు సమస్యలు తెలపండి

కొడవలూరు, జులై 27, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల సమస్యల కొరకు ప్రజా వేదిక కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ కె.స్పూర్తి రెడ్డి పేర్కొన్నారు. సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ విన్నతులు తెలియజేయండి సంబంధిత గ్రామాల రెవెన్యూ అధికారులకు తెలపండి తదుపరి సమస్య నివేదికను పై అధికారులకు తెలియపరచి పరిష్కారం చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

క్రీడలపై యువత దృష్టి సారించాలి

ఇందుకూరుపేట, జులై 27, ప్రభాతవార్త : క్రీడలపై యువత దృష్టి సారించాలని అమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు దొడ్ల మల్లిఖార్జున్ అన్నారు. ఆదివారం మార్నింగ్ స్టార్స్ ఆధ్వర్యంలో నరసాపురం ఎంవీఆర్ఆర్ పాఠశాలలో నిర్వహి ంచిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు దొడ్ల మల్లిఖార్జునతో పాటు బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంపల అనిల్ విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు. దేశంలో యువత మత్తుకు బానిస అయిన నేపథ్యంలో మార్నింగ్ స్టార్స్ యూత్‌ను యువత ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ నరేష్, సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు

ఇందుకూరుపేట, జులై 27, ప్రభాతవార్త : మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు ఆదివారం జరిగాయి. కార్యక్రమంలో ముందుగా భయన చిరంజీవి మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము, నూలుమాల సమర్పించారు. ఆశ్రమ స్థల దాత పోనక కనకమ్మ విగ్రహానికి గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యురాలు గంపల మంజుల పట్టు వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు మహాత్మాగాంధీ యొక్క జీవిత విశేషాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి జిల్లా ఏర్పాటుపై పున:సమీక్షించాలి

ఉదయగిరి, జులై 27, ప్రభాతవార్త : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మంత్రి వర్గ ఉప సంఘం కొత్తగా ఉదయగిరి జిల్లా ఏర్పాటుపై పున:సమీక్షించాలని ఉదయగిరి జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు కే.వేణుగోపాల్ కోరారు. ఆదివారం ఉదయగిరిలోని ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబాటుకు గురై, జిల్లాలోని ఇతర ప్రాంతాలతో సమృద్ధి పొందని ఉదయగిరి లాంటి నియోజకవర్గాలను ప్రభుత్వం వివక్షచూపడం సరికాదన్నారు. చరిత్రపరంగా ఎంతో ప్రసిద్ధి చెందిన ఉదయగిరి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నిరాధరణకు గురైందన్నారు. జిల్లా కేంద్రానికి 135 కి.మీ దూరమున్న ఈ ప్రాంతంలో అనేక ప్రజా సమస్యలు దశాబ్దాలుగా పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికి స్వాతంత్ర్యం నాటి సింగిల్ రోడ్లతో నానా యాతనలు పడుతున్నామన్నారు. సాగునీరు అందించే వెలుగొండ, సోమశీల, గండిపాలెం ప్రాజెక్టులు దశాబ్దాలుగా ఆయకట్టు రైతులను నిరాశకు గురి చేస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఉదయగిరి ప్రాంతంలోని 20 మెట్ట మండలాలను కలిపి జిల్లాగా చేసి ఇక్కడి సమస్యలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తాము ఆరేళ్లుగా ఉదయగిరి ప్రాంత వెనుకబాటు తనాన్ని గుర్తించామని, స్థానిక, జిల్లా శాసనసభ్యులతో మంత్రులతో సీఎంతో పలుమార్లు విన్నవించామని, గవర్నరు, ఉప రాష్ట్రపతితో పాటు జిల్లా కలెక్టర్లను కలిశామని జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు దస్తగిరి అహ్మద్ చెప్పారు. జిల్లా ఉద్యమాన్ని అనేక రూపాలలో ప్రజా బాహుళ్యంలోకి తీసుకెళ్లామన్నారు. తమ అభ్యర్థనను మంత్రి వర్గ ఉప సంఘం పరిశీలించాలని కోరారు. త్వరలో మంత్రి వర్గ ఉప సంఘం సభ్యులు పి.నారాయణను జిల్లా ఉద్యమ నేతలు కలవనున్నామన్నారు. ఈ సమావేశంలో పూర్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల సంఘం ఉదయగిరి తాలూకా అధ్యక్షులు ఖాదర్ భాషా, ఒక ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు కే.చంద్ర శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంకాళీ మాతకు విశేషాలంకరణ

విడవలూరు, జులై 27, ప్రభాతవార్త : మండల కేంద్రంలో గ్రామ దేవతగా వెలసియున్న అంకమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుండి అభిషేకాలు, కుంకుమ అర్చన, రాత్రి పల్లకి సేవ భక్తులచే అత్యంత వైభవంగా అర్చకులు కొర్నాగిరి ఆధ్వర్యంలో చేశారు. ఉదయం భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి వారి మొక్కులు తీర్చుకొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకుడు కొర్నగిరి పుట్టినరోజు సందర్భంగా వివిధ రకాల అలంకరణ అమ్మవారికి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు.

మల్లవరపు సుబ్బారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

ఉలవపాడు, జులై 27, ప్రభాతవార్త : ఉలవపాడు మండలం ఉలవపాడు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ ఏఎంసీ డైరక్టర్ మల్లవరపు సుబ్బారెడ్డి శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ఉదయం ఉలవపాడులోని వారి స్వగృహంలో సుబ్బారెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇంటూరి నాగేశ్వరరావు సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు అమ్మనబ్రోలు రమేష్, తొట్టెంపూడి మాల్యాద్రి, బడితల శివప్రసాద్, మల్లవరపు కోటిరెడ్డి, జాజల రవి, మిరియం మల్లిఖార్జున, రావినూతల రమేష్, కందగడ్ల బ్రహ్మయ్య, గురవయ్య, ప్రభాకర్, నాయుడు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

బిట్రగుంట జులై 27 ప్రభాతవార్త: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా విశ్వనాథరావుపేట మాజీ ఉప సర్పంచ్ పాత పార్టీ ఉదయ్ కుమార్ ఆర్‌టిసి కార్మిక నాయకులు ఎమ్ఏ బేగ్, పటాన్ షకీల్, వేణు, అహ్మద్ భాషా తదితరులు పాల్గొని అబ్దుల్ కలాం గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బిఎమ్ఆర్ యువసేన అధ్యక్షులు సమీఉల్లా మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఒక శాస్త్రవేత్తగా రాష్ట్ర పతిగా భారత దేశానికి అద్భుతమైన సేవలందించారని అలాంటి మహోన్నతనమైన వ్యక్తి అబ్దుల్ కలాంను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

కావలి 20వ వార్డులో సుపరిపాలనలో తోలి అడుగు

కావలిరూరల్,జూలై27ప్రభాతవార్త : కావలి పట్టణంలోని 20వ వార్డులో సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకుడు దిలీప్ కుమార్ రాయపాటి నేతృత్వంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపాటి దిలీప్ కుమార్ మాట్లాడుతూ అధికారం వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలనలో తోల అడుగు కార్యక్రమం ద్వారా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వారికి వచ్చిన పథకాలు ఎమిటీ రాని పథకాలు ఎమిటి అని తెలుసుకోని వారికి మరింత సేవలు చేయాలనే సత్సంకల్పంతో దార్శనికుడు ,స్వర్ణాంధ్రా సృష్టి కర్త,రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టించగలగిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అద్భుత పాలనను సంవత్సర కాలంలో అందించి ప్రజల మన్ననలు పోందిన సందర్భంగా కావలి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ప్రజల సంక్షేమం కోరి కావలిని నలుదిక్కులా అభివృద్ధి చేయడానికి నిరంతరం కఠోర శ్రామికుడిలా నియోజకవర్గాని రాష్టంలోని అన్నింటా మొదటి స్థానంలోకి తీసుకురావాలని పనిచేస్తున్న ఎమ్మేల్యే దగుమాటి వెంకటకృష్ణా రెడ్డి, ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని 20 వార్డు టిడిపి నాయకుడు రాయపాటి దిలీప్ కుమార్ చౌదరి నాయకత్వంలో 89,90 బూత్ కన్వినర్‌లు ఒంగోలు ప్రభుచరణ్, పాసం సాయినాథ్, భాషా, అవులమంద శ్రీనివాసులు, తదితరులున్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

నెల్లూరు, జులై 27, ప్రభాతవార్త– వైద్యం : 33/11 కేవీ హరనాథ్ పురం సబ్ స్టేషన్‌లోని 11 కేవీ రామలింగాపురం ఫీడర్ నందు మరమ్మత్తుల కారణంగా మినీ బైపాస్ రోడ్డు, గోమతి నగర్, టీడీపీ ఆఫీస పరిసర ప్రాంతాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని,అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేస్తున్నామని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ తెలిపారు.

చేపల వేటకు వెళ్లి గిరుజనుడి మృతి

కావలిరూరల్,జూలై27ప్రభాతవార్త : కావలి మండలం, గౌరవరం గ్రామంలో ఆదివారం వేటగిరి శ్రీనయ్య(40), చేపలవేటకు వెళ్లి మృతి చెందాడు. మృతుడు శినయ్య, ఆదే గ్రామానికి చెందిన మాణికల నాగరాజు, ఏలూరు కామాక్షయ్య, నంబూరు శ్రీనివాసులు తో కలసి కృష్ణంరాజు గుంటలో చేపల వేటకు పోయి, శీనయ్య ప్రమాదవశాత్తూ నిళ్ళలో మునిగి ఉపిరాడక చనిపోయినట్లు మృతుని బార్య సిద్దాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

చంద్రశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన షేక్ అబ్దుల్ మస్తాన్

నెల్లూరు రూరల్, జూలై 27, ప్రభాతవార్త : నెల్లూరు, రాంజీనగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, 42వ డివిజన్ వైసిపి కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ మస్తాన్ డివిజన్ కార్యకర్తలతో కలిసి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల శాసనమండలి ప్రివిలైజ్ కమిటీ సభ్యునిగా కూడా నియమితులైనందున, ఆ నేపథ్యంలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షేక్ అబ్దుల్ మస్తాన్, చంద్రశేఖర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ, ఆయనకు మా పూర్తి మద్దతు వెళ్ళవెల్లా ఉంటుందని అన్నారు.

పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

- వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకుల ఉత్సాహం

నెల్లూరు రూరల్, జూలై 27, ప్రభాతవార్త : నెల్లూరు, రాంజీ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ అయిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, పార్టీ శ్రేణుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా నెల్లూరు రాంజీ నగర్ లోని పార్టీ ఆఫీస్ లో, 9వ డివిజన్ వైసిపి నాయకురాలు ధనుజా రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు హాజరై పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. అలాగే 3వ డివిజన్ నుండి వైసిపి నేతలు, యువత కూడా ప్రత్యేకంగా చంద్రశేఖర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. యువత సందడి, నాయకుల ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

నెల్లూరు రూరల్, జూలై 27, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నలుగురికి మంజూరైన రూ.9 లక్షల చెక్కులను బాధితులకు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అందజేసారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు పొందిన వారితో పాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఒక వరమని ఆయన అన్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉదారంగా సాయం మంజూరు చేస్తున్న ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి ఇంటి కష్టాలను పరిష్కారమే నా ధ్యేయం

- ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు రూరల్, జూలై 27, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తాజాగా అపార్ట్‌మెంట్ వాసులతో ప్రత్యేకంగా ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల్లో ఉండడం నాకు అలవాటు మాత్రమే కాదు. అభిమానం కూడా మీరు ఎదుర్కొంటున్న సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే నా ప్రధాన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పలువురు అపార్ట్‌మెంట్ వాసులతో కలిసి మమేకమ య్యారు. ఆధునిక జీవన శైలిలో నివసించే అపార్ట్‌మెంట్ ప్రజల ప్రత్యేక అవసరాలను గుర్తు చేస్తూ, మీరు ఎదుర్కొంటున్న ప్రతి చిన్న సమస్యనైనా నేను స్వయంగా పరిశీలిస్తా మీ సూచనలు, సలహాలు ఎప్పుడూ నా కోసం అవసరం. ప్రజల అభిప్రాయంతోనే పాలన సాగాలి "అని స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సుమారు 7,000 కుటుంబాలు అపార్ట్‌మెంట్‌లలో నివసిస్తున్నాయని గుర్తు చేస్తూ, ఇలాంటి పెద్ద సంఖ్యలో నివసిస్తున్న ప్రజలకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు అవసరం. వాటి రూపకల్పనకు ఇదే కార్యక్రమం ఓ మొదటి అడుగు అని తెలిపారు. అలాగే 19వ డివిజన్‌లో ఈ ఏడాది తన నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను వెల్లడిస్తూ, రోడ్లు, డ్రైనేజ్, లైటింగ్, పార్కులు, వాటర్ సప్లై వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేసినట్టు తెలిపారు. ఇంకా చాలా చేయాలి. మీతో కలసి ముందుకెళ్లాలి. మీరు చెప్పే ప్రతి అవసరాన్ని గమనించి, వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉన్నా అని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, స్థానిక డివిజన్ కార్పొరేటర్ మారంరెడ్డి జ్యోతి ప్రి య, డివిజన్ అధ్యక్షులు బొప్పూరు ప్రసాద్, అపార్ట్‌మెంట్ వాసులు, యువత, మహిళలు, పెద్దలు పాల్గొని తమ సమస్యలు వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి ఒక్కరితో స్వయంగా ముచ్చటిస్తూ, కొన్ని సమస్యలపై తక్షణమే పరిష్కరించారు.

ఉచిత వైద్య శిబిరం ప్రజల కంటికి వరం

కొడవలూరు, జూలై 27, ప్రభాతవార్త: మండలంలోని నార్త్ రాజుపాలెం హైస్కూల్ నందు నాయుడుపేట లో చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరి యల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రలయం వారి సహకారంతో మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరిశంకర్, సీఈవో సీతారాం నాయుడు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆరోగ్య సమస్యలకు సీనియర్ వైద్య నిపుణులైన స్పెషలిస్ట్ డాక్టర్లు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో 210 మందికి పరీక్షలు చేయడం జరిగింది. 70 మందికి ఉచితంగా మందులు పంపిణీ, 60 మంది రోగులకు ఉచిత కంటి అద్దాలు, 50 మందికి ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్కు అవసరమైన వారిని గుర్తించడం జరిగింది. తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద నేత్రాలయంకి తరలించి ఆపరేషన్ చేయించి తదుపరి వారి నివాసమునకు మంగళవారం మధ్యాహ్నం సురక్షితంగా చేర్చడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా నెల్లూరు, తిరుపతి జిల్లాలలోని ప్రతి మండల కేంద్రంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ ఉచిత శిబిరాలను కంటి సమస్యలతో బాధపడేవారు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఎఒకృష్ణ గల్లా, అరవింద్ నేత్రలయ సిబ్బంది వినోద్, దిలీప్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్‌కు మరమ్మత్తులు చేయించిన మాలేపాటి భాను

దగదర్తి, జులై 27, ప్రభాతవార్త : గత నాలుగు రోజుల నుండి దగదర్తి మండలంలోని వెలుపోడు సెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ పని చేయక ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకుని దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి భాను తన సొంత నిధులతో రూ.10వేలు వెచ్చించి తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఆదివారం ఉదయాన్నే పిలిపించి వారి సమక్షంలో టెక్నీషియన్లతో మరమ్మత్తులు చేయించి తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ఇందుకు గాను ప్రజలు మాలేపాటి భానుకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వట్టిగుంట గోపాల్, వర్తినేని కృష్ణ, షేక్ నజీర్, నాగూర్, అబ్బు, షబ్బీర్, భక్తల ఏడుకొండలు, శ్రీనివాసులు, చేబ్రోలు వంశీ, షేక్ చినీషా, తాటిచెట్ల వెంకటేశ్వర్లు, కోనేటి జాన్, కట్ట విషాక్, పాలకీర్తి పెద్దబాబు, కొత్త హజరత్తయ్య తదితరులు ఉన్నారు.

చేనేతలు పెంచలయ్యను ఆదర్శంగా తీసుకోవాలి



కోవూరు జూలై27 ప్రభాతవార్త : ప్రస్తుతం సమాజంలో 10 రపాయలు అయినా దానం చేయాలంటే ఆలోచన చేసే పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో చేనేత కుటుంబాలు 86 మందికి 1,26,000 రూపాయలు ఆర్థిక సాయం అందించి చేనేతలకు ఒక కల్పతరువుగా పెంచలయ్య నిలిచాడని చేనేత జిల్లా , ఐక్యకార్యాచరణ సమితి అధ్యక్షుడు బి. బాలాజీ, వర్కింగ్ అధ్యక్షుడు సోమా గోపాల్‌లు తెలిపారు. జిల్లా చేనేత కార్యాలయంలో చింతలపూడి పెంచలయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని కోవూరు మండలం పాటూరు గ్రామంలో చేనేత క్లస్టర్ ఏర్పాటు చేశారు. ఇందుకు ప్రభుత్వం నుంచి విడుదల చేసే నిధులకు సంబంధించి 10 శాతం నిధులను 86 కుటుంబాలు చెల్లించాల్సి ఉంది. అయితే వారి ఆర్థిక పరిస్థితిని పరిశీలించి కోవూరు మండలం ఇనమడుగు గ్రామానికి చెందిన చింతలపూడి పెంచలయ్య 1,26,000 రూపాయలను ప్రభుత్వ ఖజా నాకు జమ చేశారు. ఇలాంటి వ్యక్తులను చేనేతలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎస్. అనురాధ, తదితరులు ఉన్నారు.

డాక్యుమెంటు పోయినది

నేను 17-04-2010 తేదిన దస్తావేజు నెం.1665/2010 గా కొనుగోలుచేసిన ముసునూరు గ్రామ సర్వే నెం.819/1 లోని యు.0.55 సెంట్లు భూమికి సంబంధించిన ఒరిజినల్ రిజిష్టరు విక్రయ పత్రము నేను 20.01.2024 తేదిన మా షాపును కావలి బ్రిడ్జి సెంటరు నుండి విష్ణాలయం వీధిలోకి మార్చుచుండగా పోయినది. దొరికినవారు తెలియజేయగలరు

Yendethi Ballaiah Alias Ravi, Cell:9866717560

బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా బీద

వింజమూరు, జులై 27, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ అభ్యర్థి బీద రవిచంద్ర బీసీ సంక్షేమ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ చైర్మన్‌గా నియమించబడడం వల్ల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, వింజమూరు మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీల పక్షపాతిగా బీసీ వర్గ సంక్షేమానికి పాటుపడుతున్నాడని చెప్పడానికి ఈ నియామకం ఒక ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు. అలాగే బీసీ సంక్షేమ సంఘ కమిటీ చైర్మన్‌గా బీద రవిచంద్ర వెనుకబడిన వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

బాలుర ఉన్నత పాఠశాలకు మైక్‌సెట్ బహుకరణ

వింజమూరు, జులై 27, ప్రభాతవార్త వింజమూరు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు 1974- 75 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మైక్ సెట్ స్పీకర్ బాక్స్‌లు బహుకరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు హైస్కూల్ ప్రాంగణంలోని సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి హెడ్‌మాస్టర్‌కు తగు సూచనలు చేశారు. పిల్లలకి అవసరం అటువంటి మైక్ సెట్ స్పీకర్లను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారు మాట్లాడుతూ 50 సంవత్సరాల తర్వాత పాఠశాలకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒకరినొకరు కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. పాఠశాలలో ప్రేయర్ ఇతర పాఠశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ఈ మైక్‌సెట్ స్పీకర్ బాక్స్‌లు చక్కగా ఉపయోగపడతాయని వారు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలకు సంబంధించిన పోటీలు నిర్వహించే సమయంలో కానీ సమావేశ సమయాలలో కానీ ఈ మైక్ సెట్ యొక్క ఉపయోగం ఎక్కువగా ఉంటుందన్నారు. అందుకనే ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులుగా ఏదైనా చాలా కాలం గుర్తుండే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మాలకొండయ్య, ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులు తమిదల భాస్కర్‌రెడ్డి, కడియాల శ్రీనివాసమూర్తి, షణ్ముగం దర్శి సుబ్బారావు, రాజారావు, కాకుటూరి రాజారావు, నరసింహారావు, రాజా, లెక్కలగిరి, చెవుల పెద్ద కృష్ణ, సింగరాజు శ్రీనివాసరావు, శ్రీను, గణపం భాస్కర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు రవి, ప్రభాకర్‌రెడ్డి, మీరావలి, మల్లిఖార్జున, మహేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

మన్‌కీ బాత్ కార్యక్రమం యువతకు దిశానిర్ధేశం చేస్తుంది

- బీజేపీ నేత చిలకా ప్రవీణ్ - దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం - బీజేపీ నేత చిలకా ప్రవీణ్

నెల్లూరు, జులై 27, ప్రభాతవార్త-వైద్యం : నెల్లూరు రూరల్ నియోజకవర్గం 19వ డివిజన్‌లోని 172వ బూత్ వద్ద స్థానిక ప్రజలతో కలిసి ప్రధాని మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం, బీజేపీ జిల్లా నేత చిలకా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మన్ కీ బాత్ కార్యక్రమంలోని అంశాలను ప్రజలకు వివరించారు. దేశ అభివృద్ధి ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు పాల్గొనాల్సిన బాధ్యత అని స్పష్టం చేశారు. మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశ యువతకు స్పష్టమైన దిశానిర్ధేశం చేస్తుందని, ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావడానికని వ్యాఖ్యానించారు. అంతరిక్ష పరిశోధనల్లో భారత్‌కు వచ్చిన విజయాలు, చంద్రయాన్-3 ప్రయోగం, ఇన్‌స్పైర్ మన్‌కి వంటి కార్యక్రమాలు, 200కు పైగా అంతరిక్ష స్టార్టప్‌లు- ఇవన్నీ భారత ప్రతిభను ప్రపంచానికి చాటుతున్నాయని తెలిపారు. యునెస్కో వారసత్వ జాబితాలో 12 మరాఠా కోటలను చేర్చిన విషయాన్ని, భారత సంప్రదాయాలకు గౌరవం చాటి చెప్పేదిగా పేర్కొన్నారు. మావోయిస్టు ప్రభావిత ఝార్ఖండ్ గుమ్లా జిల్లాలో యువత చేపల సాగు వైపు అడుగులు వేయడాన్ని ప్రధాని ప్రశంసించారు. పోలీసు అండ్ ఫైర్ గేమ్స్ వంటి అంతర్జాతీయ క్రీడల్లో భారత్ సాధించిన 600కు పైగా పతకాలు దేశ క్రీడా ప్రతిభకు ఉదాహరణ అన్నారు. ప్రధాని మోడీ లక్ష్యం విజన్ 2047ను సాధించాలంటే ప్రతి గ్రామస్తుడు, ప్రతి యువకుడు ముందుకు రావాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రకృతి పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వం, డిజటలైజేషన్, స్వచ్ఛ భారత్ వంటి అంశాలపై ప్రధాని చేసిన చర్చలు ప్రజలకు ఆచరణాత్మక మార్గాన్ని చూపిస్తున్నాయని తెలిపారు.

దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం

- కృతజ్ఞతలు తెలిపిన షేక్ సలీమ్

నెల్లూరు, జులై 27, ప్రభాతవార్త- వైద్యం : నెల్లూరు శాంతి నగర్‌లోని దూదేకుల సంఘం జిల్లా కార్యాలయంలో దూదేకుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దూదేకుల కులస్తులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న దూదేకుల కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్యాబినెట్ సమావేశంలో దూదేకుల సామాజిక వర్గం భాగా వెనుకబడి ఉందని, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినందున ముఖ్యమంత్రికి నెల్లూరు జిల్లా దూదేకుల అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీమ్ తెలియజేశారు. దూదేకుల సామాజిక వర్గానికి న్యాయం చేయాలని మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనేక సార్లు రాష్ట్ర అధ్యక్షులు కేపీర్ మహమ్మద్, పి.బాబన్, నాగుల్ మీరా, రాష్ట్ర కమిటీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. అలాగే టౌన్ హాల్ లో జరిగిన దూదేకుల ప్రతిభ పురస్కార సభకు ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్, దూదేకుల కార్పొరేషన్ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ కొరకు కృషి చేసిన అందరికి కూడా బీద మస్తాన్ రావు యాదవ్ అభినందనలు తెలియజేయడం జరిగింది. వీరందరికి కూడా దూదేకుల సంఘం ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలో దూదేకుల కార్పొరేషన్‌కు చైర్మన్, డైరక్టర్‌లను నియమించి 100 కోట్ల బడ్జెట్‌ను కేటాయించి దూదేకులకు ఆర్థిక సహాయం అందజేయాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ మహబూబ్ భాషా, ప్రధాన కార్యదర్శి మీరా సాహెబ్, మస్తాన్‌వలి, షరీఫ్, జహీర్, చాంద్ భాషా, హజరత్, రసూల్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ఈ దొరువు..!

తోటపల్లిగూడూరు, జులై 27, ప్రభాతవార్త : ఒక గ్రామానికి సంప్రదాయంగా ఉండే మంచి నీటి దొరువును నిర్లక్ష్యం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు కళ్లున్న కబోదుల్లా వ్యవహరిస్తున్నారు. ఇంతకీ ఆ ఊరేంటి. ఆ దొరువు ఏ స్థితిలో ఉంది. దాని వల్ల ఎవరికి నష్టం, ఎవరికి అసౌకర్యం అనే కదా మీ సందేహం.. వివరాల్లోకి వెళ్తే.. తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీ పరిధిలో మహాలక్ష్మీపురం గ్రామముంది. ఈ ఊరు పుట్టుక ముందు ఒక మంచి నీటి దొరువు ఉండేది. 25 ఏళ్ల క్రితం ఇది గ్రామంలోని ప్రజలకు తాగునీటికి సైతం ఉపయోగపడుతుండేది. అయితే పదేళ్ల క్రితం నుంచి ఈ దొరువు పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి గురవుతుంది. మారుతున్న కాలానుగుణంగా ఈ దొరువు తాగునీటికి అవసరం లేకుండా పోయింది. అయితే అటు ఆచార వ్యవహారాలకు, పశుపక్షాదులకు తాగునీటి అవసరాలకు ఉపయోగపడడం లేదు. ఆచార వ్యవహారాలంటే ఏమిటి అంటే గ్రామంలో ఎవరైనా కాలం చెందితే కర్మ క్రియలకు, ఇతర ఆచార వ్యవహారాలకు ఉపయోగపడడం లేదు. ఎందుకంటే దొరువులో నీరు ఉండడం లేదు. దీనికి తోడు గుర్రపు డెక్కతో, పిచ్చి మొక్కలతో దొరువు నిండిపోయింది. ఈ సమస్యపై ఏళ్ల తరబడి గ్రామస్తులు గ్రామ కార్యదర్శికి, ఇతర అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో దొరువు సమస్యను పరిష్కరిస్తామని చెప్తున్నారు కానీ నేటికి ఎవరు పట్టించుకోవడం లేదు. గతంలో వైసీపీ పట్టించుకోలేదని టీడీపీ ఆరోపించింది. కానీ నేడు టీడీపీ కూటమి అధికారంలో ఉన్నా వారు పట్టించుకోవడం లేదు. ఇంకో విషయమేమిటి అంటే ఈ దొరువులో నీరు నింపి శుభ్రంగా ఉంచి చేపలు పెంచేవారు. చేపలు పెరిగిన తర్వాత పాట పెట్టి తద్వారా వచ్చే లక్షల రూపాయల ఆదాయం పంచాయతీకి వచ్చేది. దొరువు బాగలేకపోవడంతో ఆదాయం కూడా రావడం లేదు. ఆదాయం మాట దేవుడెరుగు తమ ఆచారా వ్యవహారాలకు అనువుగా ఉండేలా దొరువును బాగు చేయాలని కొందరు, పశుపక్షాదులకు తాగునీరు ఉండేలా చూడాలని మరి కొందరు విజ్ఞప్తి చేస్తున్నారు. దొరువును ఇలాగే ఉంచితే భవిష్యత్తులో అది ఆక్రమణకు గురయ్యే అవకాశం ఉందని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి దొరువును గ్రామ ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చూడాల్సిన అవసరం ఉంది.

వైద్యం కోసం పేద మహిళలకు ఆర్థిక సహాయం

మనుబోలు జులై 27 ప్రభాతవార్త : మనుబోలు మండలం కోండూరు సత్రంలో వార్డు మెంబర్ కోవూరు వెంకటరమణయ్య భార్య కోవూరు రామసు బ్బమ్మకి ఇటీవల పెరాలసిస్ వచ్చింది. ఈవిషయంపై స్పంది ంచిన ఆ గ్రామ ప్రెసిడెంట్ ఆవుల తులసీరాం యాదవ్ తన సొంత నిధులు 12000 రూపాయాలు వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేయడం జరిగింది. దాతల సహకారంతో తన వంతు బాద్య తగా ఆరోగ్యం పరిస్థితి బాగుపడే దానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. కాకాణి గోవర్దన్‌రెడ్డి సూచనలు ప్రకారం గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి ఎవరికి ఏ సమస్య వచ్చినా వాటిన్నంటిని గ్రామ ముఖ్యనాయకులు సహాయ సహకారంతో వాటిని తీర్చడం జరుగుతుందని అన్నారు. కాకాణి గోవర్దన్‌రెడ్డి అందుబాటులో లేక పోయినా వారి కుమార్తె కాకాణి పూజిత అడుగు జాడల్లో నడస్తు జట్ల కోండూరు పంచాయితీలో మమ్మలను పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల తులసీరాంయాదవ్ , స్కూల్ కమీటి మెంబర్ కట్టుమూరి శ్రీనివాసులు ,వార్డు మెంబర్ బద్దిపూడి సురేష్, మాజీ వార్డు మెంబర్ పంటగిరి వెంకయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు మొగల ్షాహుల్, ముదివర్తిసాయి మంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు సత్కారం

బిట్రగుంట జులై 27 ప్రభాతవార్త: మండల కేంద్రమైన బోగోలు వాకర్స్ గ్రౌండ్లో ఇటీవల మార్చి లో జరిగిన పదవ తరగతి పరీక్షలలో మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆదివారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమం లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విద్యార్థులకు గిఫ్టులను విద్యార్థులకు అందజేయడం జరిగింది. వీటిని ముగ్గురు విద్యార్థులకు మెమెంటోస్ ను పి.జీవన్ కుమార్ సీనియర్ లోకోపైలట్, అలాగే పిల్లలకు 20 లీవ్స్ సర్టిఫికెట్స్ ఫైల్స్ ని స్పాన్సర్ పి.గోవిందరాజులు బహుకరించారు, యనమాల సుధాకర్ , స్పర్జన్ రాజు , కుందుర్తి శ్రీనివాసులు బోయపాటి సుధాకర్ లు శాలువాలు తదితర వస్తువులు అందించారు. మెడల్స్, కేక్ ను వాకర్స్ అసోసియేషన్ సమకూర్చారు. ఈ కార్యక్రమం లో వాకర్స్ అసోసియేషన్ నూకసాని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ అందించాలి

కోవూరు జూలై27 ప్రభాతవార్త : భూములను కౌలుకు తీసుకుని వ్యవసాయం సాగు చేసే కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ అందించాలని కోవూరు మండల కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుల్లూరు గోపాల్ తెలిపారు. కోవూరులోని సీతాపోలయ్య భవనంలో కోవూరు మండలం కౌలు రైతు సంఘం మండల మహా సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తించిన కౌలు రైతులందరికీ సీసీఆర్‌సీ కార్డులను కూడా అందజేయాలన్నారు. భూమి యజమానులతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు చట్టంలో మార్పులు చేయాలన్నారు. అదేవిధంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కైలు రైతులకు వ్యవసాయ రుణాలు అందజేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు ముత్యాల గురునాథం మాట్లాడుతూ గతంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్మార్ట్ మీటర్లు పెట్టడం ఏమిటన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఆలోచన విరమించుకోవాలన్నారు. కైలు రైతులు సంఘంలో చేరి వారి హక్కులను కాపాడుకోవాలన్నారు. అనంతరం 9 మందితో మండల కమిటీ ఏర్పాటు చేశారు. కార్యదర్శిగా కె. తిరుపతి, అధ్యక్షులుగా కె. గోవర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యార

అధిష్టానానికి ఫేవరేట్ - కేడర్‌కి మోటివేటర్ : పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు రూరల్, జూలై 27, ప్రభాతవార్త వైసీపీ పాలిట నాయకత్వ ముద్ర వేయగల గొప్ప నాయకుడే పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. నియోజకవర్గ రాజకీయం నుంచి రాష్ట్ర స్థాయి పథక నిర్దేశక కమిటీల వరకూ తనదైన ముద్ర వేసుకున్న నాయకుడు. ఒక్క మాటలో చెప్పాలంటే.. "ఆలోచన ఉంటే ఆదరణ వస్తుంది, నైతికత ఉంటే నాయకత్వం వస్తుంది!" అన్న చందంగా అధిష్ఠానం ఇప్పుడు మరొకసారి ఆయనపై నమ్మకం ఉంచింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మళ్ళీ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి కీలక పదవులు అప్పగించింది. ఆయనను ఏపీ శాసనమండలి ప్రధాన ప్రివిలేజ్ కమిటీ సభ్యుడిగా, అలాగే జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాలు కేవలం రాజకీయ నిర్ణయాలు మాత్రమే కాకుండా, పార్టీకి ప్రతికూల పరిస్థితుల్లోనూ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చూపిన నాయకత్వ లక్షణాలకు గుర్తింపుగా అభివర్ణించబడుతున్నాయి. జిల్లాలో ఇప్పటికే మిథున్ రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి జైల్లో ఉన్న నేపథ్యం లో, పార్టీ బాధ్యతలు కలవాళ్ళ కోసం చూస్తున్న అధిష్ఠానానికి పర్వతరెడ్డి ఒక సమర్థవంతమైన ఎంపికగా నిలిచారు.

ఒక్కడే అందరివాడయ్యాడు ఒక్కప్పుడు రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి లేకపోయినా, తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిపై విజయం సాధించిన పర్వతరెడ్డి. 2024 ఎన్నికల తరువాత నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ బాధ్యతలు చేపట్టి, కేడర్‌లో మళ్లీ నూతన ఉత్సాహం నింపారు. మంత్రి నారాయణను ఢీకొట్టేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నారు.

పార్టీకి అనుబంధంగా - ప్రజల పక్షాన ప్రభుత్వంపై విమర్శల సమయంలో వ్యక్తిగత స్థాయికి దిగకుండానే, సమస్యలపై బలమైన విమర్శలతో, ప్రజల పక్షాన నిలబడుతూ పార్టీ గొంతుకగా మారారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల నాయకులను కలుపుకుంటూ, అనిశ్చితి వాతావరణాన్ని తొలగించి నాయకత్వ లక్షణాలు ప్రదర్శించారు.

కేడర్ విశ్వాసాన్ని గెలుచుకున్న నేత తాజాగా ప్రివిలేజ్ కమిటీ సభ్యత్వంతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని పొందడం ద్వారా, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వర్ధిల్లుతున్న నాయకుడిగా ఖరారు అయ్యారు. జిల్లా వ్యాప్తంగా వైసీపీ కేడర్ ఆయనపై విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

పార్టీకి ప్రాణం - ప్రజలకు పాదం - పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పనిచేస్తే పదవి వెతుక్కుంటుంది పదవికి వెళ్తే ప్రజల గుండెల్లో చోటు దొరకదు. ఈ మాటను నిజం చేసిన నాయకుడే పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనకు ఏర్పాట్లు

నెల్లూరు రూరల్, జూలై 27, ప్రభాతవార్త 31వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లాకు పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. వెంకటాచలం మండలం చెముదుగుంట గ్రామంలో, నెల్లూరు సెంట్రల్ జైలు సమీపంలోని ప్రాంతంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు సంబంధించి, వైఎస్సార్‌సీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ తలశిల రఘురాం తో కలిసి ఆదివారం ప్రాంతాన్ని పరిశీలించారు. హెలిప్యాడ్ స్థలం భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ సౌలభ్యం తదితర అంశాలపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జిల్లాకు రావడం కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతోంది. ఆయన పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే పార్టీ నేతలు, స్థానిక పోలీసు అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. జిల్లాలో వైఎస్ జగన్ పర్యటనకు సంబంధించి మరిన్ని వివరాలను అధికారికంగా వెల్లడించనున్నారు.

వేడుకంగా దువ్వూరమ్మ 26 వ వార్షికోత్సవ వేడుకలు

సంగం జులై 27 ప్రభాతవార్త సంగం మండలం దువ్వూరులోని దువ్వూరమ్మ సన్నిధిలో 26 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో ఉదయం 9 గంటల నుండి విఘ్నేశ్వరపూజ,విశేష ద్రవ్యములతో అభిషేకం, కుంకుమపూజ, మహానివేదన, మంగళహారతి, పల్లకీసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన ఉధయకర్తలుగా కూనిశెట్టి పెద్ద దూవ్వూరయ్య బ్రదర్స్ వ్యవహరించారు. ఆలయ చైర్మన్ గడ్డం హజరత్‌కుమార్‌రెడ్డి, ఆలయ కమీటి సభ్యులు కూనిశెట్టి శ్రీనయ్య పర్యవేక్షించారు.

ఎస్సైకు ఘన సన్మానం

కోవూరు జూలై27 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పందాల సందర్భంగా బందోబస్తు పర్యవేక్షణ నిమిత్తం ఆదివారం ఈ ప్రాంతానికి వచ్చిన కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్‌ను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ పోటీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాసులు, పోలీసులు నిర్వాహక కమిటీ సభ్యులుఎం. ప్రేమ్‌కుమార్, బాబు, టి. శ్రీనివాసులు సురేష్, కె. అన్వేష్, ఏ. ప్రేమ్, ఎన్. నిరంజన్, కె. అభిషేక్, మాధవ్, వంశీ, వెంకటరమణయ్య, కిషోర్, ప్రవీణ్, సాయి, బన్నీ, తదితరులు ఉన్నారు.

ఘనంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు ప్రారంభం కోవూరు మండలం గంగవరం గ్రామంలో రానున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆకర్షణగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎం. ప్రేమ్‌కుమార్, బాబు, టి. శ్రీనివాసులు మాట్లాడుతూ గత సంవత్సరాలుగా ఈ ఎడ్ల పందాలను నిర్వహిస్తూనే ఉన్నామన్నారు.

పేదలు సాగు చేసుకున్న నిమ్మచెట్లను తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

సైదాపురం, జులై 27, ప్రభాతవార్త పేదలు సాగు చేస్తున్న నిమ్మ చెట్లను అక్రమంగా తొలగించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని పేదలు సాగు చేస్తున్న భూములకు యాజమాన్య హక్కు కల్పించాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు డీపీ పోలయ్య తెలిపారు. సైదాపురం పరిధిలోని గద్దలతిప్ప ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న భూములను అధికారులు తొలగించిన నేపథ్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుమారు 20 సంవత్సరాల నుండి పేదలు, గిరిజనులు నిమ్మచెట్లు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఈ భూమిపై కొంత మంది టీడీపీ నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎవరికి దక్కనీయకుండా కొంత మేర నిమ్మచెట్లు తొలగించారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి పేదలు సాగు చేసుకుంటున్న భూములకు యాజమాన్య హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

మేయర్, కమిషనర్ ను కలిసిన హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రి

నెల్లూరు కార్పొరేషన్ జులై 27 ప్రభాతవార్త : నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి జయవర్ధన్, కమిషనర్ వై. ఓ.నందన్ లను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రి మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాలతో సత్కరించారు. మేయర్ స్రవంతిజయవర్ధన్ హెల్త్ ఆఫీసర్ కనకాద్రికి అభినందనలు తెలియజేశారు.పలు విషయాల గురించి చర్చించారు.

పేదలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్య- నేదురమల్లి

సైదాపురం, జులై 27, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం పేదలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సైదాపురం పంచాయతీ పరిధిలోని గద్దలతిప్ప వద్ద ఉన్న ప్రభుత్వ భూముల్లో రైతు సాగు చేసుకుంటున్న నిమ్మ చెట్లను అధికారులు శనివారం తొలగించిన నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం రైతు ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని తెలిపారు. పేదలు సాగు చేసుకుంటున్న భూములపై కక్ష సాధింపు చర్యలు చేస్తూ తొలగించడం సరైంది కాదని ఆయన అన్నారు. సుమారు 500 నిమ్మచెట్లను ప్రభుత్వం తొలగించిందని, దీనికి మూల్యం చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో నిమ్మచెట్లు సాగు చేస్తే వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలే తప్ప వాటి ప్రాణాలు తీసే హక్కు ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు. సీఎంఓ కార్యాలయంలో పని చేసే ఐఏఎస్ అధికారి పేరు చెప్పి ఓ కూటమి నేత కనుసన్నల్లో తొలగింపు చర్య జరిగిందని ఆయన అన్నారు. పేదల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందు ఉంటుందని ఈ తొలగింపు చర్యపై రైతుల పక్షాన నిలబడుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్, నాయకులు శివకుమార్ నాయుడు, మోహన్‌రావు, యోగిరాజు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ రాజు, సుబ్బారెడ్డి, శివకుమార్ యాదవ్, అబిరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలతో సుపరిపాలన

వింజమూరు, జులై 27, ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏడాది పాలనలో సూపర్‌సిక్స్ పథకాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని అభివృద్ధి, సంక్షేమానికి నిలువెత్తు రూపం నారా చంద్రబాబు నాయుడుని వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఆదివారం వింజమూరు మండలంలోని ఊటుకూరు పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సారధ్యంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేసి రైతన్నలకు చంద్రన్న అండగా నిలిచారన్నారు. పింఛన్లు పెంచి అందిస్తూ వారి ఇంట పెద్దన్నగా నిలిచారన్నారు. అదే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, విద్యాశాఖలో నూతన వరవడి సృష్టిస్తూ తల్లికి వందనం పథకాన్ని అద్భుతంగా అమలు చేశారని తెలిపారు. ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మందికి 13000 రూపాయలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని తెలిపారు. దీపం కనెక్షన్ ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఆగష్టు నుండి మరికొన్ని పథకాలు అమల్లోకి వస్తాయన్నారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఏ గడపకు వెళ్ళిన మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ అన్ని పథకాలు అందుతున్నాయని చంద్రన్న అద్భుత పాలన అందిస్తున్నారని, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నిరంతర కృషివలుడు, త్యాగశీలి అంటూ ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాసులు నాయుడు, జూపల్లి రాజారావు, యూనిట్ ఇన్‌ఛార్జీ కొండపల్లి వెంకటేశ్వర్లు, కటకం ప్రసన్న కుమార్, మాదినేని నరేంద్ర, బూత్ కన్వీనర్ అనుచూరి శ్రీనివాసులు, అంకి పెద్దయ్య, మహిళా ఉపాధ్యక్షురాలు వేలూరు నాగేంద్రమ్మ, గోరంట్ల నాగభూషణం, నాగమణి తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా సాగిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు

కనివిని ఎరుగని రీతిలో ఎడ్ల పోటీలు

కోవూరు జూలై27 ప్రభాతవార్త : కోవూరు గంగవరం గ్రామంలో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. మొత్తం 25 జట్లు ఈ పోటీలో పాల్గొన్నా యి. ఈ పోటీలను తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో అభిమానులు ఈ ప్రాంతానికి చేరుకొన్నారు. యువత కేరింతలు, రైతు హుషారు మధ్య ఈ పోటీలు ఆద్యాంతం ప్రతి ఒక్కర్ని కనువిందు చేశాయి. మూడు కిలోమీటర్ల దూరాన్ని ఏ జట్టు అయితే తక్కువ సమయంలో వస్తుందో దీనికి ప్రథమ బహుమతి, వెండి కప్పు నగదు పారితోషకం ఉండటంతో దీనిని సాధించేందుకు ఎడ్ల జట్టు నిర్వాహకులు పోటీలు పడ్డారు. చెట్ల మీద, ఎక్కడ చూసిన అభిమానులే దర్శనమిచ్చారు. ప్రతి సంవత్సరం వినాయకచవితి సందర్భం గానే ఈ పోటీల్ని నిర్వహించడం ఆనవాయితీగా పెట్టుకొన్నారు. మొత్తం మీద ఈ ఎడ్ల పందేనికి అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరు కావడంతో నిర్వాహకుల్లో ఎక్కడ లేని ఆనందం వెల్లివిరిసింది. బహుమతులు సాధించేందుకు ఎడ్ల జట్లు నువ్వా నేనా అంటూ పోటీ పడడం విశేషం.

చిత్రలేఖన ఉపాధ్యాయుడికి పురస్కారం

బుచ్చి జులై 27 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చిత్రలేఖన ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న దోర్నాదుల వెంకట శేషయ్య మాదేటి రాజాజీ అవార్డు అందుకున్నారు.రాజమండ్రి భగీరధి ఆర్ట్ పౌండేషన్ అందజేసిన అవార్డుల ప్రధానోత్సవంలో అడిషనల్ ఎస్పి మురళీకృష్ణా, భగీరధి ఆర్ట్ పౌండేషన్ వ్యవస్థాపకులు పివిఎన్ లక్ష్మీ తదితరులు ఆయనకు నగదు పురస్కారం,ప్రశంసా పత్రం అందజేశారు. చిత్రలేఖనంలో పురస్కారం అందుకున్న శేషయ్యను ప్రధానోపాధ్యాయురాలు ఎం సుజాత, ఉపాధ్యాయులు,స్నేహితులు అభినందించారు.

స్మార్ట్ మీటర్లపై పోరుబాట.. సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

తోటపల్లిగూడూరు, జులై 27, ప్రభాతవార్త స్మార్ట్ మీటర్లపై పోరుబాట కార్యక్రమం తోటపల్లి గూడూరు మండలం ఇస్కపాలెంలో సీపీఎం పార్టీ శాఖ కార్యదర్శి బండి శౌరి ఆధ్వర్యంలో ఇస్క పాలెం సెంటర్‌లోని సబ్ స్టేషన్ వద్ద స్మార్ట్ మీటర్లకి వ్యతిరేకంగా నినాదాలతో కరపత్రం ఇచ్చి స్మార్ట్ మీటర్లు పెడితే వ్యతిరేకించండి అని ప్రచా రం చేయడం జరిగింది. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, మండల సీపీఎం పార్టీ కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, సీఐటీయు కార్యదర్శి మారుబోయిన రాజా, సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బండి శౌరి, మోచర్ల రాధయ్య, ఇనమాల కొండయ్య, వీరయ్య, అజ్మ జానకి, వెంకట సుబ్బయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనతో రాష్ట్రాభివృద్ధి.. ఎమ్మెల్యే కాకర్ల

వరికుంటపాడు, జులై27, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందిస్తున్న సుపరిపాలనతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ అన్నాడు.ఆదివారం మండల ంలోని నార్త్‌కొండాయపాళెం గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు ఆద్వర్య ంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగ పాల్గొన్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్ గడప,గడపకు వెళుతు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పదకాలను గూర్చి ప్రజలకు వివరించారు.సంక్షేమ పదకాల కరఎ ్రత్రాలనుమహిళకు అందజేసి ఇంకా ఏమైన సమస్యలు వున్నా యాఅంటు అడగడంతో మహిళలు ఆనందాన్ని వ్యక్తంచేశారు.అనంతరం జటిపిటిసి రావెళ్ళ నాగేంద్ర ద్వార సమకూర్చిన జటిపి నిధులు వెచ్చింది 5లక్షల రూపాయలతో నిర్మించిన వాటర్‌ప్లాంటును ఎంఎల్ఎ రిబ్బన్ కటిచేసి ప్రారంబించారు. బిందెలతో నీటినిపట్టి మమిళలకు అందజేశారు. ఈసందర్భంగ ఎమ్మెల్యే కాకర్లను మండల తెలుగుయువత అద్యక్షుడు ముజ్జే లక్ష్మీనారాయణ ఆద్వర్యంలో యువత ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగ కాకర్ల మాట్లాడుతు రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని అమ రావతి నిర్మాణాన్ని వేగంగ పూర్తిచేస్తు న్నారన్నారు. రాష్ట్రంలో పి4 కార్యక్రమాన్ని చేపట్టి పేదవారిని పారి శ్రామిక వేత్తలుగ తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారంచుట్టిందని కొనియాడారు. మముం దుగ్రామంలోని శ్రీపోలేరమ్మ,అంకమ్మ దేవాలయాలలో ఎంఎల్ ఎ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్,వైస్ ఎంపిపి మధుజనసేన అద్యక్షుడు పఠాన్ రసూల్,ఎంపిడిఒ డోపిశ్రీనివాస్, ఆర్‌డబ్లుఎస్ఎఇ బ్రహ్మయ్య.నేతలు పోకా మహేష్, నాదేంగ్ల రాజేంద్ర, గుర్రం గోపి,పొద మాధవరావు, తెల్లగొర్ల వెంకటయ్య ,ఏనుగు వెంకటేశ్వరరెడ్డి, మేడిద వెంకటేశ్వర్లు,ముజ్జే మస్తాన్,నారాయణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.